TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 222 | మంగళవారం 04-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది: ఈటల



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఈటల రాజేందర్ ఆరోపణ.

యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శ. 2లో

## టీజీఎస్ ఆర్టీసీలో 1,743 ఉద్యోగాల ఎంపిక ఫలితాలు విడుదల





2లో

## రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు

### నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు




నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన




రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు

## సహజీవనంలో ఉండే మహిళలకూ గృహ హింస చట్టం



## కావేరీ జలాల వివాదం..

### సుప్రీంకోర్టుకు విజయ్ ప్రభుత్వం



దిల్లీ: కావేరీ జలాల వివాదం పై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కావేరీ నీటిలో తమ వాటాను విడుదల చేయడంలో కర్ణాటక ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేసింది. పేజి 2లో ▶

## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం



- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల పక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల పక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. పేజి 2లో ▶

## ‘గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ’

### పనుల్లో వేగం పెంచండి: పవన్‌కల్యాణ్

- ‘గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ’ పనులు వేగవంతం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశం.
- ఈ ఏడాది లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని సూచన.
- డివిజన్‌ల వారీగా పనుల పురోగతి, మొక్కల నాటకం, మడ అడవుల విస్తరణపై సమీక్ష.
- తీరప్రాంత పర్యావరణ పరిరక్షణ, సముద్ర కోతల నివారణే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
- గత రెండేళ్ల పురోగతికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని గుర్తుచేసిన పవన్.
- మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించే దిశగా కృషి చేసిన అధికారులకు అభినందనలు.

అమరావతి: తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతల నివారణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనుల్లో వేగం మరింత పెరగాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ పనుల పురోగతిపై అటవీశాఖ



2లో



## కాంగ్రెస్ నేతల దిగజారుడు విమర్శలు

**హరీష్ రావుపై క్షుద్రపూజల ఆరోపణలు దుర్మార్గం**

**రేవంత్ కూడా ఇలాగే పూజలు చేస్తున్నారేమో**

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్**

తెలంగాణ భవన్ ఉద్యమాల వేదిక ..పోరాటానికి ప్రతిరూపమైన వేదిక.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అనే కాంగ్రెస్ నేతల పిచ్చి ఆరోపణలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో దాసోజు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ పిచ్చోడికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కేసీఆర్ అంటుంటారు. కాంగ్రెస్ నేతలు క్షుద్ర పూజలు అంటూ హరీశ్ రావు మీద వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. పేజి 2లో ▶



## జగన్ కళ్లలో ఆనందం కోసమే వైకాపా నేతల ఘోరాలు:

అమరావతి: వైకాపా నేతలు రాష్ట్రంలో చేస్తున్న అలజడులను చూసి ప్రజలు ఛీకొడుతున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వ్యవహరించిన తీరుపై మంత్రి ఓ వీడియో విడుదల చేశారు.

**వైకాపా ఎమ్మెల్యే విరూపాక్షి వీరంగం**

వైకాపాలో నేతలు కొనసాగాలంటే అరాచకాలు చేయాలని.. జగన్ కళ్లలో ఆనందం కోసమే ఘోరాలు చేస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. ఆ పార్టీ నేతలకు చట్టం అంటే భయం లేదని మండిపడ్డారు. దళితుల ఇంటిపై దాడికి పాల్పడి అరాచకం సృష్టించిన నేపథ్యంలో ఎమ్మెల్యే విరూపాక్షిని వైకాపా నుంచి

## మాజీ మంత్రి అప్పలరాజు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతి



కాశీబుగ్గ: వైకాపా నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును ఒక రోజు పోలీస్ కస్టడీకి పలాస జూనియర్ సివిల్ జడ్జి అనుమతిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో గతనెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ, సిద్ధార్థ త్యాడీలను పోలీసులు అరెస్టు చేయగా బెయిల్‌పై విడుదలయ్యారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న అప్పలరాజును అరెస్టు చేయగా ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా అంపోలులోని జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ క్రమంలో పలాస పోలీసులు అప్పలరాజు కస్టడీకి పిటిషన్ వేయగా ఒక రోజు అనుమతిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు విచారించే అవకాశముంది.

## కాంగ్రెస్ నేతల ఆరోపణలు..

### లీగల్ నోటీసులు పంపిన హరీశ్‌రావు



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపారు. హరీశ్‌రావుపై నిరాధార ఆరోపణలు చేశారని.. ప్రతిష్ఠకు భంగం కలిగించారని అందులో పేర్కొన్నారు. హరీశ్‌రావు క్షుద్రపూజలు చేశారని అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన న్యాయవాది ద్వారా హరీశ్ లీగల్

# సిరిసిల్ల చేనేత కళాకారుడి అద్భుతం..
# అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసిన వెల్ది హరిప్రసాద్

- చేనేత ప్రతిభ ప్రపంచానికే ఆదర్శం: మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి
- 3 గంటల 30 నిమిషాల్లో చీర నేత.. స్వయంగా పరిశీలించి అభినందించిన మున్సిపల్ చైర్‌పర్సన్


ప్రజాదివాస్

సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నిర్వహించిన ప్రత్యక్ష చేనేత చీర నేత ప్రదర్శన స్థానికులను, పౌరులను విశేషంగా ఆకట్టుకుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ చేనేత కళా వైభవాన్ని, తెలంగాణ నేతన్నల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రత్యక్ష ప్రదర్శనను సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి స్వయంగా సందర్శించి, హరిప్రసాద్ నేత నైపుణ్యాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ... కేవలం 3 గంటల 30 నిమిషాల స్వల్ప వ్యవధిలో 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు కలిగిన సంపూర్ణ చేనేత చీరను ప్రత్యక్షంగా నేసి చూపించడం అద్భుతమని కొనియాడారు. అంతేకాకుండా, ఆ చీరను ప్రత్యేక నైపుణ్యంతో మడిచి చిన్న అగ్గిపెట్టెలో పట్టే విధంగా అమర్చడం హరిప్రసాద్ అద్భుత కళాతృష్ణకు, చేతివృత్తిపై ఆయనకున్న పట్టుకు నిదర్శనమని చెప్పారు. ఈ అపూర్వ ఘట్టాన్ని స్వయంగా వీక్షించడం తనకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని తెలిపారు. ఒక దీక్షలా, పట్టుదలతో, పరిపూర్ణ అంకితభావంతో అనుకున్న సమయానికి ఇలాంటి క్లిష్టమైన తయారీని పూర్తిచేయడం ఎంతో శ్రమతో కూడుకున్న విషయమని ఆమె అన్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలు నేటి యువతలో చేనేత రంగం పట్ల ఆసక్తిని పెంచుతాయని, వారికో గొప్ప స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో సిరిసిల్ల నేతన్నల ప్రతిభను చాటుతూ, చేనేత కళకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న వెల్ది హరిప్రసాద్‌ను ఈ సందర్భంగా ఆమె హృదయపూర్వకంగా



అభినందించారు. ప్రభుత్వం కూడా ఇలాంటి అసాధారణ ప్రతిభ కలిగిన చేనేత కళాకారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. తద్వారా అంతరిస్తున్న చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేసి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, 12వ వార్డు కౌన్సిలర్ మొగిలి నాగరాజు, పట్టణ ప్రముఖులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నేతన్న హరిప్రసాద్ నైపుణ్యాన్ని ఆసక్తిగా తిలకించి ప్రశంసల వర్షం కురిపించారు.

# వేములవాడలో అక్రమ నిర్మాణ అనుమతులపై కలెక్టర్‌కు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఫిర్యాదు



ప్రజాదివాస్


వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఉన్న నిషేధిత సర్వే నంబర్ 853లో అక్రమంగా నిర్మాణ అనుమతులు మంజూరు చేశారని వేములవాడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఆరోపించారు. ఈ అక్రమాలపై సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. నిషేధిత భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడంపై మున్సిపల్ సాధారణ సమావేశంలో అధికారులను గట్టిగా ప్రశ్నించినప్పటికీ, వారి నుంచి ఎలాంటి సరైన సమాధానం రాకపోవడంతోనే కలెక్టర్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని వెల్లడించారు. బాధ్యులపై విచారణ జరిపి అక్రమ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఆమె కోరారు.

# పట్టుదలతో చదివి పాట్నాలో సీటు సాధించా

- చదువుతోనే ఆత్మవిశ్వాసం బలపడుతుంది
- పోతుగల్ విద్యార్థికి ఐఐటీ పాట్నాలో సీటు
- హర్షం వ్యక్తం చేసిన బంధు మిత్రులు గ్రామస్తులు

ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కేసుగాని ప్రణయ్ దేవ్ ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)పాట్నా కాలేజీలో సీటు సాధించాడు. కేసుగాని దేవయ్య పరమేశ్వరి దంపతుల చిన్న కుమారుడు ప్రణయ్ దేవ్ మహారాజ్ చిన్నప్పటినుండి కష్టపడి పట్టుదలతో చదివి చదువులో ప్రతిభ కనబరుస్తూ మే నెలలో






జరిగిన జేఈఈ అడ్వాన్సడ్ ఎగ్జామ్స్ -2026 జాతీయస్థాయిలో 484 వ ర్యాంక్ సాధించి ఈ సీటు సాధించడం పట్ల ప్రణయ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి దేవయ్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించి తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. తల్లిదండ్రుల అజ్ఞానతో పిల్లలను చదువుతోనే జ్ఞానం, విలువ,గౌరవం వస్తుందని వారి పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ చదువుపై మక్కువతో చదివేలా ఆసక్తి పెంచారని వారి బంధువులు తెలిపారు. గతంలో ఇదే పరీక్ష రాసి మంచి ర్యాంకు సంపాదించిన దేవయ్య పెద్దబ్బాయి ప్రజ్వల్ దేవ్ కేరళ రాష్ట్రంలోని ఎన్ఐటి ఇంజనీరింగ్ కాలేజీలో సీటు సాధించాడు. ఇద్దరు అబ్బాయిలు చదువులో మంచి ప్రతిభ కనబరిచి దేశంలోనే అత్యున్నతమైన కాలేజీ లలో సీటు పొందినందుకు తండ్రి లాగే పిల్లలు బాగా చదువుతున్నందుకు పోతుగల్ గ్రామస్తులు బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

# సంకెపల్లిలో సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ ఆధ్వర్యంలో గ్రామసభ

ప్రజాదివాస్



వేములవాడ అర్బన్ మండలంలోని సంకెపల్లి గ్రామంలో సోమవారం గ్రామసభను విజయవంతంగా నిర్వహించారు. సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించి, ప్రజల నుంచి పలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే అసలైన బలమని పేర్కొన్నారు. కేవలం ప్రజాప్రతినిధుల వల్లనే కాకుండా ఊరి ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామసభ ద్వారా గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంతో పాటు, సంకెపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, ఉప సర్పంచ్ శంకరయ్య, వార్డు సభ్యులు రాజు, అజీజ్, రవి, బుచ్చయ్య, వీవోఏలు జ్యోతి, రమ్యలతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 10న 'జైల్ భరో'ను విజయవంతం చేయండి

- 'వికసిత్ భారత్ గ్రామ్ జీ' చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి
- ఉపాధి కూలీలకు రోజుకు ?600 వేతనం చెల్లించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.. బూరుగుపల్లిలో కరపత్రాల విడుదల

ప్రజాదివాస్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న 'జైల్ భరో' కార్యక్రమాన్ని శ్రామిక, కార్మిక వర్గాలు, వ్యవసాయ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. బోయినిపల్లి మండలంలోని



బూరుగుపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ఆధ్వర్యంలో జైల్ భరో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2005లో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల పోరాట ఫలితంగా రూపుదిద్దుకున్న 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని' నిర్వీర్యం చేసేందుకు ప్రస్తుత కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి, దాని స్థానంలో "వికసిత్ భారత్ గ్రామ్ జీ" (ఎదీ-+ =ూవీ +)గా మార్చడమే కాకుండా, నిధుల్లో రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచి అదనపు భారం మోపుతోందన్నారు. 100 రోజుల పని కల్పన ఎత్తివేసేందుకు చూస్తున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజువారీ వేతనంగా ?600 చెల్లించాలని, పాత చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న సోమవారం నిర్వహించే జైల్ భరో కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ తప్పితే ఊరుకోం: హద్దులు దాటిన కానిస్టేబుల్‌పై ఎస్పీ వేటు...

- తప్పు చేస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవు: ఎస్పీ హెచ్చరిక..
- దారి తప్పిన కానిస్టేబుల్ సస్పెండ్, ఎస్పీ సీరియస్...

ప్రజాదివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారి తప్పిన కానిస్టేబుల్‌పై జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే కఠిన చర్యలు తీసుకున్నారు. ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముస్తాబాద్‌కి చెందిన కానిస్టేబుల్, సిద్దిపేట జిల్లా శివారులో ఓ మహిళతో ఉండగా స్థానిక రైతులు వీడియో తీసి ఉన్నతాధికారులకు పంపించారు. ఈ విషయం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే దృష్టికి వెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించారు. పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించినందుకు సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా ఎంతటి వారైనా సహించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# బకాయిలు చెల్లించట్లేదని ఆవేదన

- మర్రిమడ్లలో బోరు స్టార్టర్‌ను ఊడదీసిన మాజీ సర్పంచ్ కుమారుడు



ప్రజాదివాస్

గ్రామ పంచాయతీ చేసిన పనులకు సంబంధించిన పాత బకాయిలు ఏళ్లు గడుస్తున్నా చెల్లించడంలేదంటూ ఆగ్రహించిన మాజీ సర్పంచ్ కుటుంబీకులు, గ్రామ బస్టాండ్ సమీపంలోని తాగునీటి బోరుకు చెందిన స్టార్టర్‌ను ఊడదీసుకెళ్లిన సంఘటన మర్రిమడ్లలో కలకలం రేపింది. ?గతంలో గ్రామంలో ఎదురైన తీవ్ర తాగునీటి ఎద్దడిని నివారించేందుకు తమ సొంత సొమ్ము వ్యయం చేసి బోర్లు వేయించినట్లు మాజీ సర్పంచ్ జింక పోషవ్వ తెలిపారు. అయితే ఆ పనుల బిల్లుల నిధులు నేటికీ మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరి ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం తమకు లేదని, కానీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లే వేరే దారిలేక స్టార్టర్ తొలగించాల్సి వచ్చిందని ఆమె కుమారుడు శ్రీనివాస్ తెలిపారు. నిధులు విడుదల చేసి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులను, పాలకవర్గాన్ని వారు డిమాండ్ చేశారు.

# సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం

ప్రజాదివాస్



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చందర్లపాడులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు సీడీపీఓ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని తల్లిపాలలోని కొలస్ట్రం శిశువుకు తొలి టీకా వంటిదని తెలిపారు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అనంతరం పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం అనే అంశంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు పీహెచ్ఎన్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు తల్లిపాల ప్రాముఖ్యత శిశు సంరక్షణ పోషకాహారంపై అవగాహన కల్పించారు

# ఉద్యోగుల సంక్షేమానికి పట్టం గట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం: శాసనసభ్యులు జారే ఆదినారాయణ

ప్రజాదివాస్



రాష్ట్రంలో కాంట్రాక్టు, బాహ్య వనరుల (ఔట్సోర్సింగ్) ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన నూతన విధానాలు అభినందనీయమని శాసనసభ్యులు జారే ఆదినారాయణ కొనియాడారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించడంతో పాటు, కోటిన్నర రూపాయల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.సోమవారం గండుగులపల్లిలోని శాసనసభ్యుల నివాసంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ సంఘం బాహ్య వనరుల సిబ్బంది శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగులకు చేకూరిన ప్రయోజనాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఉద్యోగులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్




ప్రజాదివాస్

చేన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామం అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ తల్లి వారోత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ తల్లి పాలు పిల్లలకు శ్రేయస్కరమని,ప్రతి తల్లి తప్పనిసరిగా పుట్టిన ప్రతి బిడ్డకు 6 నెలల నుండి 2 సంవత్సరాల వయసు వరకు తప్పనిసరిగా పాలు ఇవ్వడం వలన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ,తల్లి పాలే పిల్లలకు బలమని ,పిల్లలు ఆరోగ్యంగా ఉండడమే తల్లితండ్రులకు గొప్ప ఆస్తి అని కొనియాడారు. తల్లులకు గుడ్లు మరియు బాలమృతం పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ మెంబర్ గుర్రం రవి,అంగన్వాడి టీచర్ మొగిలి పుష్పలత,ఆయా పల్లె లక్ష్మీ మరియు పిల్లలు ,తల్లులు పాల్గొన్నారు.

# వేములవాడలో గణపయ్యలు సిద్ధం.. విగ్రహాల ఎంపికలో ఉత్సవ కమిటీలు!

- వేములవాడ గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

ప్రజాదివాస్



రాబోయే వినాయక చవితి (సెప్టెంబరు 14) పండుగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలో బొజ్జ గణపయ్యల విగ్రహాలు ముస్తాబయ్యాయి. వినాయక చతుర్థి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు స్థానిక ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తయారైన, విక్రయానికి సిద్ధంగా ఉన్న రంగురంగుల వినాయక ప్రతిమలను నిర్వాహకులు, భక్తులు ఆసక్తిగా వచ్చి పరిశీలిస్తున్నారు. వివిధ ఆకృతుల్లో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రూపుదిద్దుకున్న గణనాథుల విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వచ్చేనెల సెప్టెంబరు 14న సోమవారం చతుర్థి పర్వదినాన విగ్రహ ప్రతిష్ఠాపనలు నిర్వహించనుండటంతో, మండప నిర్వాహకులు తమ కమిటీ సభ్యులతో కలిసి తమ వీధుల్లో, ప్రాంగణాల్లో ప్రతిష్ఠించేందుకు అనువైన విగ్రహాలను ఎంపిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.అయితే, రాబోయే వినాయక నిమజ్జన వేడుకలను పట్టణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైభవంగా నిర్వహించేందుకు పురపాలక సంఘం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించి, అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేలా కౌన్సిల్లో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. వినాయక ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా స్థానిక అధికారులు, ఉత్సవ కమిటీలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నాయి.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ కు వంట సామాగ్రిని విరాళం గా అందజేసిన ఎన్నారై సంకుర్తి వేణు

ప్రజాదివాస్

వేములవాడ :సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ కు వంట సామాగ్రి ని విరాళం గా అందజేసిన ట్రస్ట్ ముఖ్య సభ్యులు ఎన్నారై సంకుర్తి వేణు ఈ సందర్భంగా సంకుర్తివేణు మాట్లాడుతూ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు చూసి వారు సమాజం కు చేస్తున్న సేవలను గుర్తించి ట్రస్ట్ కోసం వంట సామాగ్రిని అందజేసాము అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే మా సహాయ సహకారాలు ఉంటాయని వారు ఈ సందర్భంగా ట్రస్టుకు హామీ ఇచ్చారు. మాకు వంట సామాగ్రిని విరాళంగా ఇచ్చిన సంకుర్తివేణు కూ ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబురావు, వ్యవస్థాపక అధ్యక్షులు ఏద్దండి రాజు - సరళ ట్రస్టు కోశాధికారి, దూలం భూమేష్ గౌడ్ ట్రస్టు ముఖ్య సభ్యులు అఖిలేష్ రెడ్డి, మహేందర్, మల్కాపురం ప్రశాంత్ గౌడ్, మోత్కుపల్లి శ్రీనివాస్ యాదవ్, శివరాత్రి వెంకటేష్, వేముల సతీష్, నందగిరి సత్యం గౌడ్, వాసాల హరిప్రసాద్, గోంటి నవీన్, పబ్బ సురేష్, అడిగొప్పుల విద్యశ్రీ, ఇట్టే పూజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మా ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి మాకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతల కూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు




# నడుచుకుంటూ వెళ్తూ గుండెపోటుతో కుప్పకూలిన యువకుడు

- వేములవాడలో పెయింటర్ దుర్గప్రసాద్ మృతి.. అంబేద్కర్ నగర్ లో విషాదం

ప్రజాదివాస్



రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఓ యువకుడు కుప్పకూలి మృతి చెందిన ఘటన వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అంబేద్కర్ నగర్కు చెందిన కోరేపు దుర్గప్రసాద్ (31) అనే యువకుడు ఈరోజు సోమవారం మధ్యాహ్నం తన ద్విచక్రవాహనాన్ని పట్టుకుని నడుచుకుంటూ వెళ్తుండగా హఠాత్తుగా కుప్పకూలిపోయాడు. గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు దుర్గప్రసాద్ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. వృత్తిరీత్యా పెయింటర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న దుర్గప్రసాద్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న యువకుడు హఠాత్తుగా మృతి చెందడంతో వేములవాడలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# దళితులపై పాలకులు వివక్ష వీడాలి

- ఏజెన్సీలో గిరిజనులతో పాటు దళితులకు సమాన హక్కులు కల్పించాలి
- ఎస్సీ సబ్ప్లాన్ పునరుద్ధరణ, ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం
- డీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్
- కలెక్టరేట్ ముట్టడి విజయవంతం

ప్రజాదివాస్

కొత్తగూడెం : దళితుల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలను విరమించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు తరతరాలుగా నివసిస్తున్న దళితులకు కూడా సమాన హక్కులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేసి భూ హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి నిధులను పూర్తిగా విడుదల చేయడంతో పాటు, దళిత యువ పారిశ్రామికవేత్తలకు మంజూరైన ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు విడుదల చేసి, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దళిత నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్మూలించాలని ఆయన కోరారు. దళితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో భారీ




ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అంకితకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగళ్ళ వీరాస్వామి విశంశెట్టి పూర్ణచంద్రరావు కంచర్ల జమలయ్య డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు దొంతమాల చెన్నయ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రత్నకుమారి పోలమూరు ధనలక్ష్మి మద్దాల హరిత జంగం మోహన్ రావు మామిడాల ధనలక్ష్మి వరుసు రామకృష్ణ పోలామూరి శ్రీనివాస్ మండల రాజు, రవికిషోర్ మేదిని లక్ష్మీ దారా లక్ష్మి ఇమ్మానుయేల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్..

**-కరీంనగర్-పిట్లం (కేకేవై) జాతీయ రహదారికి తక్షణ ఆమోదం కోరుతూ వినతిపత్రం**

ప్రజాదివాస్

కరీంనగర్సి సిరిసిల్ల- వేములవాడ కామారెడ్డి- ఎల్లారెడ్డి -పిట్లం వరకు ఉన్న సుమారు 165 కిలోమీటర్ల రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి, వెంటనే పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేకేవై రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తే తెలంగాణ ఉత్తర, పశ్చిమ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించబడటంతో పాటు మహారాష్ట్రతో అనుసంధానం మరింత బలపడుతుందని వివరించారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కోరారు. అదే విధంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్‌ను కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్‌లో కేకేవై జాతీయ రహదారి అంశాన్ని ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీని కోరారు. అలాగే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కూడా ఈ ప్రతిపాదనకు తక్షణ ఆమోదం ఇవ్వాలని వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. వినతిపత్రంలో ఇప్పటికే ఈ రహదారి ప్రతిపాదనకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా పరిశీలనలు పూర్తయ్యాయని, తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తుది ఆమోదం కోసం ప్రతిపాదన పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రతిపాదిత జాతీయ రహదారి ఎన్‌హెచ్-563 (కరీంనగర్), ఎన్‌హెచ్--44 (కామారెడ్డి), ఎన్‌హెచ్-765డీ (ఎల్లారెడ్డి), ఎన్‌హెచ్-161 (పిట్లం)లను అనుసంధానించే కీలక కారిడార్‌గా మారుతుందని పేర్కొన్నారు. ఈ మార్గం అభివృద్ధి చెందితే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా సరుకు రవాణా, వ్యవసాయం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు, పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటు వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు చేరుకోవడం మరింత సులభతరం అవుతుందని వివరించారు. ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నుంచి సూత్రప్రాయ ఆమోదం లభించిందని,





అనంతరం అవసరమైన సాంకేతిక నివేదికలు, గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ తదితర వివరాలను సమర్పించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2022లో, రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి 2024లో కూడా ఈ రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు తక్షణ ఆమోదం తెలిపి, కరీంనగర్-పిట్లం 165 కిలోమీటర్ల జాతీయ రహదారికి నిధులు మంజూరు చేసి, పరిపాలనా, ఆర్థిక అనుమతులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను విజ్ఞప్తి చేశారు.

# కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఓటర్ సవరణ

**- (సర్)ప్రక్రియఫార్మ్స్ ను పరిశీలిస్తున్న :సోయం**



ప్రజాదివాస్

అశ్వారావుపేట నియోజకవర్గందమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయితీ పరిధిలోని ఓటరు జాబితాలో సవరణ ప్రక్రియ ది,03/08/2026 చివరి రోజు కావడంతో ఓటర్ నమోదు (సర్ )కార్యక్రమం లో భాగంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి( బీ ఎల్ ఓ )వద్ద ఉన్న ఓటరు జాబితా సవరణ ఫార్మ్స్ ను పరిశీలిస్తున్న బీ,ఆర్,ఎస్,జిల్లా నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ,గోపి,ఊకే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల విజయకేతనం



ప్రజాదివాస్

2వ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో ఘన విజయం పాల్వంచ: ఆగస్టు 2న నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్లో పాల్వంచ ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి భారత దేశ గౌరవాన్ని అత్యున్నత స్థాయిలో నిలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో ఎక్స్‌ట్రీమ్ విద్యార్థులు 13 గోల్డ్ మెడల్స్, 5 సిల్వర్ మెడల్స్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించి మొత్తం 3 గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌లు కైవసం చేసుకుని ఘన విజయాన్ని నమోదు చేశారు. గ్రాండ్ ఛాంపియన్‌షిప్ విజేతలు క్యాడెట్ విభాగంలో: చిన్నారి దితికశ్రీ జూనియర్స్ విభాగంలో: మనుశ్రీ సీనియర్స్ విభాగంలో: హర్షిక తమ అద్భుతమైన ప్రతిభతో దేశవ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో నిలిచి, భారత మాత ముద్దుబిడ్డలుగా ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను సాధించిన విద్యార్థులు విజయంతో తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయంపై గ్రాండ్ మాస్టర్ కోనే సూరిబాబు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ..

**-పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు**

**-మహిళల భద్రత సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

ప్రజాదివాస్

జిల్లాలో నేరాల నివారణతో పాటు ప్రతి కేసులో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి పోలీసు అధికారులతో కలిసి నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతి, శాంతిభద్రతల పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్, నాన్-గ్రేవ్, పోక్సో, మహిళలపై నేరాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ తదితర కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ) ప్రకారం నిర్ణీత గడువులోగా చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. సైంటిఫిక్ ఎవిడెన్స్, సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించి నిందితులకు శిక్ష పడేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ ద్వారా కేసు రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో వాటిని అప్‌లోడ్ చేయాలని, లాంగ్ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక




కార్యాచరణతో పనిచేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక నేరాలు, సైబర్ మోసాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాల బాధితులకు తక్షణ స్పందన అందించి, మోసపోయిన డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నేరాల నివారణలో భాగంగా ప్రతి పోలీసు అధికారి గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని, గ్రామాల్లో సమాచార వ్యవస్థను బలోపేతం చేస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం వేగంగా పోలీసులకు చేరేలా చూడాలని సూచించారు. రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి అవసరమైన చోట బైండోవర్ చర్యలు, కొత్త రౌడీషీట్లు తెరవాలని ఆదేశించారు. జిల్లాలో కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేయాలని, గ్రామాలు, పట్టణాల ప్రవేశ--నిష్క్రమణ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, పెట్రోల్ బంకులు, ధాబాలు తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తరచూ తనిఖీ చేసి లోపాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. డయల్-100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, నాకాబందీలు, నైట్ పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, డీఎస్పీలు మధుసూధన్, శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, గటుమాలు, ఉదయ్ భాస్కర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే పెద్దాపూర్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

ప్రజాదివాస్




సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ ను ప్రజా స్వామ్యపద్ధతిలో చాలా ఘనంగా అట్టహాసంగా నిర్వహించారు. నలుగురు అభ్యర్థులు పోటీలో పాల్గొనగా ఓటింగ్ ప్రాసెస్ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి మరియు ఉపాధ్యాయులు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం 3:30 గంటల నుండి 4:30 గంటల మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో తొమ్మిదవ తరగతి విద్యార్థులు బి. సమీరా 175 ఓట్లతో మొదటి స్థానంలో,డి .తేజశ్రీ 165 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. అనంతరం ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సమక్షంలో ఇద్దరిని అభినందించారు. సమీరా ను పాఠశాల ఎస్ పి ఎల్ గా,తేజశ్రీ నీ డి ఎస్ పి ఎల్ గా ప్రకటించారు. ఈ ఎలక్షన్స్ నిర్వహణలో లో సోషల్ స్టడీస్ టీచర్స్ అయిన రజిత మరియు చంద్రకళ లు ప్రధాన పాత్ర పోషించారు.

# 2వ వార్డులో విద్యుత్ సమస్యలపై అధికారుల దృష్టి

**- కౌన్సిలర్ సంపత్ కుమార్ విజ్ఞప్తితో ఏఈ క్షేత్రస్థాయి పరిశీలన**

ప్రజాదివాస్

సంగారెడ్డి జిల్లా కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక కౌన్సిలర్ నాగరిగారి సంపత్ కుమార్ వార్డులోని విద్యుత్ సమస్యలను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లడంతో, సోమవారం ఏఈ స్వయంగా వార్డును సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. పరిశీలన సందర్భంగా వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను పరిశీలించిన కౌన్సిలర్ సంపత్ కుమార్ వాటిని వెంటనే తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న వైర్లను మార్చి ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ఏఈ సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అవసరమైన మరమ్మతులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, పనులు త్వరగా పూర్తి చేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతున్నారు.



# కాకతీయ వైభవానికి కేంద్రం పెద్దపీట వేయాలి ఎంపీ డా. కడియం కావ్య

- కాకతీయ వారసత్వ పరిరక్షణ, అభివృద్ధి పై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రజాదివాస్

వరంగల్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కాకతీయ వారసత్వ పరిరక్షణ, అభివృద్ధి అంశాన్ని లోక్‌సభ వేదికగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బలంగా ప్రశ్నించారు. కాకతీయుల చరిత్ర, సంస్కృతి, కళా వైభవం కేవలం తెలంగాణకే కాకుండా దేశానికి గర్వకారణమని, అలాంటి వారసత్వ సంపదకు మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రధానంగా వరంగల్‌కు చరిత్రక గుర్తింపుగా నిలిచిన కాకతీయ కట్టడాలు, సంప్రదాయ కళలు,చేనేత--హస్తకళలుసాంస్కృతిక ఉత్సవాలు, పర్యాటక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్లలో ఎలాంటి చర్యలు తీసుకుందో వివరించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిధిలో 9 రక్షిత కట్టడాలు ఉన్నాయని, వాటిలో వరంగల్ జిల్లాకు చెందిన కాకతీయ వారసత్వ కట్టడాలు కూడా ఉన్నాయని తెలిపారు. అవసరాలు, నిధుల లభ్యత మేరకు వాటి పరిరక్షణ, నిర్వహణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, కాకతీయ కళా సంపద, చేనేత, హస్తకళలు, సాంస్కృతిక ఉత్సవాల అభివృద్ధికి ఇంకా విస్తృత స్థాయిలో చర్యలు అవసరమని అన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్‌కు గుర్తింపు లభించినప్పటికీ, నగరంలోని చారిత్రక కట్టడాల అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలని డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి వద్ద ప్రపంచ స్థాయి పర్యాటక సదుపాయాలు కల్పిస్తే వేలాది మంది దేశ, విదేశీ పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రసాద్ పథకం కింద రామప్ప దేవాలయ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, కాకతీయ వారసత్వానికి సంబంధించిన అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కేంద్రం రూపొందించాలన్నారు. కాకతీయుల చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రత్యేక



సాంస్కృతిక, పర్యాటక ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు.వరంగల్ కోట అభివృద్ధికి ఏఎస్ఐ, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మధ్య ఒప్పందం కుదరడం స్వాగతించదగ్గ విషయమని, అయితే పనులు కాగితాలకే పరిమితం కాకుండా త్వరితగతిన పూర్తయ్యేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని సూచించారు.కాకతీయుల వారసత్వం తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఈ సంపదను పరిరక్షించడం, భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. వరంగల్ అభివృద్ధి, కాకతీయ వైభవ పునరుద్ధరణ కోసం పార్లమెంట్‌లోనూ, కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ నిరంతరం తాను పోరాడుతాను" అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

# పెద్ది కి ఘననివాళి




ప్రజాదివాస్

తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన చెన్నరావుపేట మండల పాపయ్యపేట డప్పు కళాబృందం పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజక వర్గానికి చేసిన సేవలను స్మరించుకుంటూ అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనమైన కన్నీటినివాళులు అర్పిస్తూ ఆయన నాయకత్వాన్ని మేము వీడలేము అని కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట డప్పు కళాకారులు పెరుక బాబు, పెరుక అశోక్, పెరుక వంశీ, పెరుక అనిల్, కన్నం సత్య,అక్కెల్లి చోటు, దామెర ప్రభు, గణేష్,శ్రీను, సదయ్య, ప్రకాష్,జన్ను రమేష్ నియోజక వర్గ నాయకులు పాల్గొనడం జరిగింది.

# నేడే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం

- మాట్లాడితే సమస్యలపై తక్షణ స్పందన, అధికారులకు ఆదేశాలు
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ప్రజాదివాస్




దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వే 2 న్యూస్ మీడియా సహకారంతో నిర్వహించే ప్రజా సంప్రదింపు వేదిక "డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మొబైల్ నెంబర్ 9951867941 ఫోన్ ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు తమ సమస్యలను నేరుగా శాసనసభ్యుడు జారే ఆదినారాయణకు తెలియజేస్తే తక్షణ స్పందన మరియు పరిష్కారంతో పాటు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయబడతాయి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తాటి పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా మెరిసిన మహిళా నాయకురాళ్లు.

కాసాని పద్మ - భూక్యా ఉదయ జ్యోతి

ప్రజాదివాస్

అశ్వారావుపేట: మాజీ ఎం ఎల్ ఏ తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట మండల పర్యటనకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది దీ=హా మహిళా నాయకురాలు

**కాసాని పద్మ - ఉత్సాహానికి కేరాఫ్.**

పద్మక్క నోరు తెరిచి నినాదం ఇస్తే చాలు వెనుక వందల మంది గొంతులు కలిసేవి. చేతిలో గులాబీ జెండాతో ఆమె చూపించిన ఉత్సాహం చూసి యువకులు కూడా ఉరకలేశారు. ప్రతి గ్రామంలోనూ ముందుండి నడిచి కార్యక్రమానికి తన వంతు పాత్ర వహించారు. "కార్యకర్తల వెంటే మేం ఉంటాం" అంటూ జోష్ నింపారు. వ్యక్తిగత ఏ జెండా కాదు బీ ఆర్ ఎస్ జండా నీడలో మన ప్రయాణం అంటు... కాసాని పద్మ అక్క కార్యకర్తలకు ధైర్యం నింపారు.

**మండలం అంత ఒకే చర్చ ఏమిటి..**



మండలంలో రాజకీయ మహిళా "పులి " కాసాని పద్మక్క... అని చర్చించుకోవడం ఇప్పుడంతా ప్రత్యేకమైన టాపిక్ అయింది.పార్టీలో ఆమె పాత్ర, పార్టీ పై ఆమెకి ఉన్న బాధ్యత, కార్యకర్తలకు భరోసా, ఆమె మాటల్లో ఆత్మీయతో పాటు గంభీరమైన స్వరం.. ఆమెను మహిళ "పులి"గా మండల రాజకీయ విశ్లేషకులు వర్ణించారు

**భూక్యా ఉదయ జ్యోతి - అమ్మ ప్రేమ పంచే నాయకురాలు**

ఉదయ జ్యోతి అక్క మాత్రం మాటలతోనే అందరి మనసులు గెలుచుకున్నారు. కేసీఆర్ పాలన గొప్పతనాన్ని, దీ=హా పార్టీ భవిష్యత్తును చాలా క్లారిటీగా వివరించారు. పెద్దలు, యువకులు, మహిళలు అందరూ ఆమె చుట్టూ చేరి మాటలు శ్రద్ధగా విన్నారు. ప్రతి మహిళను పేరు పెట్టి పలకరించి "మేమున్నాం" అంటూ అండగా నిలిచారు.ఈమె అమ్మ ప్రేమ చూపే జాలిగల వైద్యురాలు, అంతే కాదండోయ్ పేద ప్రజలకు.. అమ్మగా మారిన ఉదయ జ్యోతి ..! కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలబడుతున్న మహిళా నాయకురాలు

**పార్టీకి కొత్త బలం**

ఈ ఇద్దరు నాయకురాళ్ల చురుకుదనం వల్లనే ఈ పర్యటన మండలమంతా హాట్ టాపిక్ అయ్యింది. "మహిళలు ఇంత యాక్టివ్ గా ఉంటే పార్టీకి కొదవే ఉండదు" అని కార్యకర్తలు ముచ్చటించుకున్నారు. మహిళా శక్తి ముందుంటే ఏ కార్యక్రమైనా విజయవంతమవుతుందని మరోసారి నిరూపించారు.

# నల్లబెల్లిలో పెద్ది విగ్రహానికి భూమిపూజ అఖిలపక్షం ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామస్థుల మద్దతు

ప్రజాదివాస్

నల్లబెల్లి: ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు.గ్రామపంచాతీ పాలకవర్గం విగ్రహ ఏర్పాటుకు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది.ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం నర్సంపేట నియోజకవర్గ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ప్రజలతో మమేకమై సేవలందించిన ఆయన కృషిని స్మరించుకుంటూ, ఆయన జ్ఞాపకాన్ని తరతరాలకు అందించాలనే సంకల్పంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు ఒకే వేదికపైకి రావడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచి ఉద్యమ స్ఫూర్తిని చాటిన పెద్ది



సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్న నాయకుడు ఇక మన మధ్య లేకపోవడం తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విగ్రహఏర్పాటుకు అఖిలపక్షం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం, గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయడం అభినందనీయమని ఆయన పేర్కొంటూ, ఈ నిర్ణయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.భూమిపూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగెళ్ళి జ్యోతి ప్రకాష్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# నెక్కొండ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు వినతిపత్రం

ప్రజాదివాస్



ఇటీవల అకాల మరణం చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని నెక్కొండ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కి నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్ గౌడ్, దాసరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, ఈదునూరి వెంకన్న, మాతంగి రాజు, సిరిపోతుల సురేష్, వడ్డే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక



# జ్ఞాపకార్థ కూడిక.

ప్రజాదివాస్





దూలిమిట్ట మండల కేంద్రానికి చెందిన పోతరాజు రాజెల్లయ్య (ఆదాము) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగినది. ఈ సందర్భంగా వారి స్వగృహంలో జ్ఞాపకార్థ కూడిక దైవ సేవకులు ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. దైవ సేవకులు జీవన్ కుమార్ నీతిమంతుడును, దేవునికి భయపడువాడును జనులందరి వలన మంచి పేరు పొందినవాడు. మరియు నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదకరమగును అనే అంశంపై బోధించడం జరిగినది. మృతుని యొక్క కొడుకులు కూతుర్లు మరియు ఆత్మీయులు సాక్షాలు చెప్పినారు. సమావేశం అనంతరం కీర్తిశేషులు పోతరాజు రాజెల్లయ్య( ఆదాము ) చిత్రపటానికి కుటుంబ సభ్యులు కలసి పూలదండ మరియు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. జ్ఞాపకార్థ కూటిక వచ్చిన ఆత్మీయులకు, కుటుంబ సభ్యులు స్టీల్ టిఫిన్లు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ప్రభుదాస్ , సాల్మోన్, కర్ణాకర్, పీటర్, సంఘ నాయకులు, స్త్రీలు, యవనస్తులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు.

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె ప్రణీత.

ప్రజాదివాస్




విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె ప్రణీత సూచించారు. సోమవారం కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం, రుగ్మతలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకునే ప్రతి నిర్ణయశీ జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. మాదకద్రవ్యాలకు బానిస అయితే అది మన ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని,చదువును నాశనం చేస్తుందని హెచ్చరించారు. అంతేగాక జ్ఞాపకశక్తి తగ్గుతుందని, ఏకాగ్రత లోపిస్తుందని, ఆందోళన, డిప్రెషన్ పెరుగుతుందని నేరాలకు ఉసిగొల్పుతుందని అన్నారు విద్యార్థులు క్రీడలు, యోగా, సంగీతం,పుస్తక పట్టణం అలవాటు చేసుకుంటే జీవితము ఆనందంగాయి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ గంగయ్య,ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాసరావు, ఎన్ రజని టీచింగ్ మరియు నాన్ టీచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కులు కల్పించాలి

ప్రజాదివాస్



ఇన్సూరా జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ ఇన్సూరా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ తిరుపతి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి దళిత సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎస్సీ చేవెళ్ల డిక్లరేషన్ హామీల అమలు తక్షణమే అమలు చేయాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షలు ప్రతి దళిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కును కల్పించాలి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలి. పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలి ఎస్సీ సబ్ ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించాలి గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలి ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలి . పోడు వ్యవసాయం చేస్తున్న దళితులకు తక్షణమే పట్టాలు ఇవ్వాలి ఇట్టి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయవలసిందిగా తమరి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వినయపూర్వకంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ఇన్సూరా నాయకులు లంకదాసి కళ్యాణ్ ఇల్లందుల సురేందర్ యుగేందర్ మురళి నర్సింగ్ రాజు అశోక్ కొమురన్నలు పాల్గొనడం జరిగింది

# నిమ్స్‌లో వెయ్యి మంది పేషెంట్లకు రొబోటిక్ సర్జరీలు

– డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాదివాస్

నిమ్స్ హాస్పిటల్ మరో ఘనతను సాధించింది. రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే నిమ్స్ హాస్పిటల్‌లో 1,000 రొబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని కలిసిన డాక్టర్ రాహుల్ దేవరాజ్, నిమ్స్ సాధించిన ఈ ఘనతను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్‌తో పాటు రొబోటిక్ సర్జరీల్లో భాగస్వాములైన డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఇటీవలే నిమ్స్‌లో 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తవడం, ఇప్పుడు 1,000 రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవడం ప్రభుత్వ వైద్యరంగ సామర్థ్యానికి నిదర్శనమని మంత్రి అన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిమ్స్, దేశంలోనే ప్రముఖ అవయవ మార్పిడి కేంద్రాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సేవలను మరింత విస్తరిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌తో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో కూడా రొబోటిక్ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న కొత్త టిమ్స్ హాస్పిటళ్లతో పాటు గాంధీ, కొత్త ఉస్మానియా హాస్పిటల్‌లోనూ అత్యాధునిక రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ రంగంలోనే అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. డాక్టర్ రాహుల్ దేవరాజ్ మాట్లాడుతూ.. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన వెయ్యి రొబోటిక్ సర్జరీల్లో యూరాలజీ విభాగంలో 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో 248, సర్జికల్ ఆంకాలజీ విభాగంలో 162 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) వంటి ప్రభుత్వ పథకాల ద్వారా రోగులకు పూర్తిగా ఉచితంగా



నిర్వహించడం విశేషమని తెలిపారు. దీంతో ఖరీదైన రొబోటిక్ సర్జరీలను కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలిగామని చెప్పారు. ఈ విజయానికి యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియా విభాగాలు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందం, ఇతర సహాయక విభాగాల సమిష్టి కృషి కారణమని డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. రాష్ట్రంలో ఆధునిక వైద్య సేవల బలోపేతానికి నిరంతరం సహకరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ దేవరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించే దిశగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని 9 ఏళ్ల బాలుడు మృతి..

-యాచారం గ్రామం వద్ద విషాదం

-ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల పరిధిలో ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన సంగేమ్ అజిత్ కుమారుడు లక్ష్మణ్ (9) స్థానిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో సదాశివనగర్ మండలంలోని





యాచారం గ్రామం సమీపంలో రోడ్డుపై వెళుతుండగా వేగంగా వచ్చిన ట్రాక్టర్ బాలుడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మణ్‌ను స్థానికులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలు, ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ చేపట్టినట్లు సమాచారం. తొమ్మిదేళ్ల పసిబాలుడు అకాల మరణం చెందడంతో చంద్రాయన్‌పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి.

# తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

– నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ

ప్రజాదివాస్

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ, కటాక్షపూర్ సర్పంచ్ ఎండి షబానా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంజిత్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ, కటాక్షపూర్, తిరుమలగిరి గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, రంజిత్, మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుకు ఆరునెలల వరకు కచ్చితంగా తల్లపాలు పట్టించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సాయిప్రియ, అంగన్వాడీ టీచర్లు షమీమా, పద్మ, మణెమ్మ, బుజ్జమ్మ, అరుణ, రమాదేవి, అనిత, తదితరులు



పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన.

– ప్రతి వంటకం రుచికరంగా ఉండాలి.

– వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.

– జిల్లా కలెక్టర్ కే. హైమావతి.

ప్రజాదివాస్

గురుకులాల్లో కామన్ డైట్ మెను పాటిస్తూ, వండిన ప్రతి వంటకం రుచికరంగా వండాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు.

సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగదాంపల్లి శివారులోని తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నం, ఆలుగడ్డ టమాట, పప్పు, రసం, పెరుగు లను నాణ్యతను పరీక్షిస్తూ పప్పు పలుచగా ఉందని అసహనం వ్యక్తం చేస్తూ మరొక సారి పునరావృతం కాకూడదని చేసిన ప్రతి వంటకం నాణ్యతగా రుచికరంగా ఉండాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. కామన్ డైట్ మెనూలో భాగంగా పిల్లలకు గుడ్డు ఎందుకు పెట్టలేదని ఆరా తియ్యగా, రోజు సాయంత్ర భోజనంలో పెడతామని ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలపగా సాయంత్రం మెనులో తప్పనిసరిగా గుడ్డు, నెయ్యి తో భోజనం పెట్టాలని, కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు విద్యార్థుల హాజరు ప్రకారం ఫుడ్ కమిటీ సమక్షంలో సరుకులు అందిస్తూ, చేసిన ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయేలా ఉండాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అనంతరం స్టోర్ రూమ్ లో కూరగాయలు, బియ్యం, ఇతర వంట దినుసులను తనికి చేస్తూ అన్ని కూరగాయలు సక్రమంగా ఉన్నాయని చట్నీ సైతం చేసి విద్యార్థులకు పెట్టవచ్చని సూచించారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## నటనకు ఆస్కారం ఉన్న పాత్రలనే ఎంచుకుంటాను: అవికా గోర్

'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్‌లో ఆనంది పాత్రతో గుర్తింపు తెచ్చుకున్నారు నటి అవికా గోర్ . ప్రముఖ స్టంట్ రియాలిటీ షో 'ఖత్రోన్ కే ఖిలాడి' ద్వారా ఆమె మళ్లీ బుల్లితెరపై సందడి చేయనున్నారు. ఈ షో 15వ సీజన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలు పంచుకున్నారు."ప్రస్తుతం నేను నా ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్న పాత్రలనే ఎంచుకుంటున్నాను. ఏదో ఒక పాత్ర అని ఒప్పుకోవట్లేను. 'ఖత్రోన్ కే ఖిలాడి' షో అంత సులభం కాదు. అది శారీరకంగా, మానసికంగా సవాల్‌తో కూడినది. గతంలో ఈ షో 9వ సీజన్‌లో నేను కంటెస్టెంట్‌గా పాల్గొన్నాను. అప్పుడు కొన్ని స్టంట్స్ చేయాలంటే భయమేసింది. వాటితో పోలిస్తే ఈ సారి స్టంట్స్ విషయంలో ఫర్వాలేదు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. త్వరలో టీవీకి సంబంధించి కూడా ఓ ప్రాజెక్ట్ రాబోతోంది. దానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తాను. ఓ పంజాబీ మ్యూజిక్ వీడియోలోనూ నటించాను. అది ఆగస్టు 7న విడుదల కానుంది" అని అవికా పేర్కొన్నారు. ఇక, ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి హోస్ట్ చేస్తున్న 'ఖత్రోన్ కే ఖిలాడీ 15' ప్రస్తుతం జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

## చిరంజీవి పుట్టినరోజున డబుల్ ట్రీట్!



కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ చిత్ర టైటిల్ టీజర్‌ని చిరు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇప్పుడదే తేదీకి చిరంజీవి నుంచి మరో కానుక కూడా అందనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన నుంచి రావాల్సిన సినిమా 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వం వహించిన ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ వీఎఫ్ఎక్స్ పనుల వల్ల పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీన్నిప్పుడు దసరా సందర్భంగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఓ కొత్త గ్లింప్స్‌తో చిరు పుట్టినరోజు సందర్భంగా ప్రకటించే అవకాశముందని సమాచారం. ఇప్పటికే ఈ చిత్ర నిర్మాణానంతర పనులు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి ఎం.ఎం కీరవాణి సంగీతమందిస్తుండగా.. ఛోటా కే నాయుడు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

## .అందుకే ఆ రూల్ బ్రేక్ చేశా: విజయ్ సేతుపతి



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి తాజాగా చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ పై ఆయన చూపించిన అభిమానానికి నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'జైలర్ 2' చిత్రంలో ఎందుకు నటించాల్సి వచ్చిందో విజయ్ సేతుపతి తాజాగా వెల్లడించారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో 'జైలర్ 2'లో తన అతిథి పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."నేను ఇతర సినిమాల్లో అతిథి పాత్రలు చేయడం ఎప్పుడో మానేశాను. కేవలం సూపర్ స్టార్ రజనీకాంత్ సార్ కోసమే ఈ రూల్ బ్రేక్ చేశాను. ఆయనతో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతోనే 'జైలర్ 2'కి ఓకే చెప్పా. ఒక పోస్టర్‌పై రజనీ సార్‌తో పాటు నా ఫోటో ఉంటే.. సహజంగానే అందరి దృష్టి ఆయనపైనే ఉంటుంది. నన్ను పెద్దగా ఎవరూ గమనించరు. కానీ, ఇతర చిత్రాల్లో అతిథి పాత్రలు చేసినప్పుడు పోస్టర్లపై మనకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. అది హీరోగా నేను నటిస్తున్న ఇతర సినిమాలపై ప్రభావం చూపుతుంది. అందుకే క్యామియోలు చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నా.ను" అని ఆయన స్పష్టం చేశారు..గతంలో రజనీ నటించిన 'పేట' చిత్రంలో సేతుపతి ప్రతినాయకుడిగా మెప్పించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన కోసం తన సొంత నిబంధనను సైతం పక్కనపెట్టడం చూసి అభిమానులు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన బ్లాక్ బస్టర్ హిట్ 'జైలర్'కు సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అక్టోబర్ 15న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## టైగర్..యాక్షన్ చిత్రం





వైవిధ్యమైన పాత్రలలో తనదైన యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రేక్షకుల్ని అలరించారు బాలీవుడ్ కథానాయకుడు టైగర్ ష్రాఫ్. ఆయన ప్రధాన పాత్రలో రెమో డిసౌజా ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ వ్యాపారవేత్త విక్కీ జైన్ చిత్రనిర్మాతగా తన నిర్మాణ సంస్థ 'వీజే ఫ్రేమ్స్'ను ప్రారంభించినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ బ్యానర్‌పై మొదటి చిత్రం రెమో దర్శకత్వంలో రూపొందనుంది. ఇందులో టైగర్ ష్రాఫ్, అభిషేక్ బెనర్జీ, ఎల్విష్ యాదవ్ నటిస్తున్నారు. ప్రస్తుతం టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా ఉత్కంఠభరితమైన యాక్షన్ ఫ్రాంచైజీలో ఒక భాగం కానున్నట్లు తెలిసింది. ఈ బ్యానర్‌తో కలిసి పనిచేయడం పట్ల దర్శకుడు రెమో మాట్లాడుతూ.."వీజే ఫ్రేమ్స్ నుంచి వస్తున్న మొదటి చిత్రానికి దర్శకత్వం వహించడం, ఆయనతో కలిసి ఈ ప్రయాణంలో భాగం కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. విక్కీకి సినిమాల పట్ల ఉన్న నిజమైన అభిరుచితో ఈ ప్రాజెక్టులో చేరారు. టైగర్ ష్రాఫ్, అభిషేక్ బెనర్జీ, ఎల్విష్ యాదవ్ లాంటి అద్భుతమైన నటులు కూడా మా ప్రాజెక్టులో భాగమయ్యారు. త్వరలోనే ప్రేక్షకులకు వినోదం, యాక్షన్, డ్రామా చిత్రాన్ని అందించడానికి ఎదురుచూస్తున్నా" అని అన్నారు.

## స్నేహానికి అల్లు అర్జున్ సరికొత్త నిర్వచనం.. AA23 కోసం వారు కూడా..



నటనతోనే కాదు, స్టైల్‌తోనూ యువతలో క్రేజ్ సొంతం చేసుకున్న అగ్ర కథానాయకుడు నటుడు అల్లు అర్జున్ . 'పుష్ప' సినిమాతో జాతీయ స్థాయిలో స్టార్‌డమ్‌ను, జాతీయ అవార్డును సొంతం చేసుకున్న ఆయన ఇప్పుడు వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా సినీ ఇండస్ట్రీలో వ్యక్తుల మధ్య బంధాలకు నిర్వచనం ఇచ్చేది జయాపజయాలు మాత్రమేనని అంటుంటారు. ఇండస్ట్రీ కూడా సక్సెస్ చుట్టూనే తిరుగుతుంది. స్టార్‌డమ్, సక్సెస్, అవార్డులు ఇవన్నీ వస్తుంటాయి పోతుంటాయి. కానీ, ఎప్పటికీ నిలిచేది స్నేహబంధం మాత్రమే. ఈ విషయాన్ని బలంగా నమ్మే వ్యక్తుల్లో అల్లు అర్జున్ ఒకరు. తాను స్టార్‌గా ఉన్నత స్థానాలకు ఎదగడమే కాదు, తనతో కలిసి ప్రయాణం ప్రారంభించిన వారిని, తాను కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారిని తనపాటే తీసుకెళ్లే వ్యక్తే నిజమైన హీరో. అందుకు సరికొత్త నిర్వచనం ఇస్తున్నారు అల్లు అర్జున్.ఆయన కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. ాూ23గా రానున్న ఈ మూవీపై ఇప్పటికే అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' పూర్తయిన వెంటనే బన్ని ఈ సెట్స్‌లో అడుగు పెడతారు. ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్‌లో తన స్నేహితులను కూడా భాగస్వాములను చేశారు బన్ని. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సహ నిర్మాతలుగా బన్ని వాస్ వ్యవహరిస్తున్నారు. అల్లు అర్జున్ జీవితంలోనూ, కెరీర్‌లోనూ అండగా నిలిచిన వ్యక్తుల్లో బన్ని వాస్ ఒకరు. ఈయనతో పాటు, స్నేహితులు సందీప్ రామినేని, నటరాజ్, స్వాతి కూడా భాగమయ్యారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ విషయాన్ని చిత్ర బృందం ప్రకటించింది. తనతో పాటు స్నేహితులు కూడా కెరీర్‌లో ఎదగాలని కోరుకునే బన్ని గతంలోనూ కొందరు స్నేహితులను ప్రోత్సహించారు. ఎస్‌కేయన్, శరత్‌లు ఇప్పటికే సక్సెస్‌ఫుల్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. స్నేహం అంటే కేవలం పాత జ్ఞాపకాలను గుర్తుకు చేసుకోవటం మాత్రమే కాదు. అవసరమైన సమయాల్లో ఆదుకోవాలనే సందేశాన్ని గుర్తుచేస్తున్నారు.

## ఈ ప్రయాణమంతా నా బిడ్డతోనే.. దీపికా ఆసక్తికర పోస్ట్



బాలీవుడ్ అగ్రకథానాయిక దీపికా పదుకొణె మరోసారి తల్లి కాబోతున్న సంగతి తెలిసిందే. ఆమె తన రెండో సంతానం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా తన ప్రెగ్నెన్సీకి సంబంధించిన ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. సాధారణంగా గర్భంతో ఉన్నప్పుడు ఎక్కువ బరువు ఎత్తకూడదని చెబుతుంటారు. కానీ, గర్భవతులుగా ఉన్నప్పటికీ తల్లులు తమ మొదటి బిడ్డను ఎత్తుకుంటూ ఉంటారు. సరిగ్గా ఈ విషయాన్నే చెబుతూ ఉన్న ఓ రీల్‌ను దీపిక పంచుకున్నారు. "నా ప్రెగ్నెన్సీ ప్రయాణం అంతా ఇలాగే సాగుతోంది" అని దానికి క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తన వ్యక్తిగత విషయాలను దీపిక ఎక్కువగా బయటకు వెల్లడించరు. కానీ, అప్పుడప్పుడూ ఇలాంటి పోస్ట్‌లు చేస్తూ అభిమానులను అలరిస్తుంటారు. ప్రస్తుతం ఆమె తన మొదటి బిడ్డతో సమయం గడుపుతూనే, రెండో బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి సమయాన్ని కుటుంబానికే కేటాయిస్తున్నారు.మరోవైపు వృత్తిపరంగానూ దీపికా వార్తల్లో నిలుస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి ఆమె తప్పుకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రెగ్నెన్సీ కారణంగా తాను రోజుకు కేవలం 8 గంటలు మాత్రమే పనిచేస్తానని షరతు విధించడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. 'కల్కి' తొలి భాగంలో పని చేసినప్పటికీ, ఇప్పుడు కొన్ని కారణాల వల్ల సీక్వెల్‌లో ఆమె నటించడం లేదని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ కూడా ఇటీవల వెల్లడించింది.